# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 19 నవంబరు, 2024 | పేజీలు : 4




వివరాలు మెయిన్‌లో

**బిసిల హక్కుల పరిరక్షణకే కమిషన్**

# రూ. 28లక్షల గంజాయి సీజ్

### మూడు కార్లు, తొమ్మిది సెల్‌ఫోన్లు స్వాధీనం

### ఏడుగురు నిందితుల అరెస్టు

### జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ వెల్లడి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఖరీదైన కారుల్లో బంపర్ దూం మధ్యలో ఓ ప్రత్యేకమై జాలీ ఏర్పాటు చేసి అందు లో గంజాయి ప్యాకెట్లు పెట్టి ఎవ్వరికీ అనుమానం రా కుండా అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నా ముఠా ను సూర్యాపేట పట్టణ, కోదాడ పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వెల్లడించారు. సూర్యాపేట రెండవ పట్టణ పరిధిలో ఈనెల 17వ తేదీన సా యంత్రం 2టౌన్ ఎస్‌ఐ గోపికృష్ణ తన సిబ్బందితో కలిసి 65వ జాతీయ రహ దారి రాజీవ్ పార్కు సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుం డగా ఏపి 31 సిఎఫ్ 6688, ఏపి 16 ఏవి 9459 నెంబర్లు గల రెండు కార్లు అనుమానస్పదంగా ఒకదాని వెనుక మరోకటి వస్తుండగా ఆపి తనిఖీ చేస్తుండగా అందులో ఉన్నఆరుగురు ఫరారీకి ప్రయత్నించగా వారిని పట్టుకొని విచారించి వాహనాలను తనిఖీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బచ్చలి మోహనకృష్ణ, కోరా అచ్యుత్ రాజు అలియాస్ సుధాకర్, షెక్ కాశీం, కర్ణాటక రాష్ట్రానికి చెందిన హు క్కావాయి విజయ్ కుమార్ అలియాస్ విజయ్ కృష్ణ, బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్‌లుగా గుర్తించారు. వీరు గం జాయి ప్యాకెట్లను ఒక కారులో 9, మరో కారులో 8 మొ త్తం 17 ప్యాకెట్లును స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 75కేజీలు ఉంటుందని చెప్పారు. రెండు కార్లతో పాటు 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఏ3 నిందితుడైన కాశీంకు పరిచయం ఉన్న కర్ణాటకకు చెందిన హుక్కా వాయి విజయ్ కుమార్ అలియాస్ విజయ్ కృష్ణ అతని కుమారుడు సుభంలు కర్ణాటక రాష్ట్రంలోని బిదర్ ప్రాం తంలో గంజాయి అమ్ముతూ అధిక లాభాలు వస్తుండ డంతో చూసి ఒరిస్సాకు వెళ్లి షెక్ కాశీంతో పాటు కలిసి రెండు కార్లలో ఆ రాష్ట్రంలోని మల్కాన్‌గిరి జిల్లా చింత్ర కొండ ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేశారు. కేజీ గంజాయి రూ. 2500చొప్పున కొనుగోలు చేసినట్లు ఒప్పు కున్నారు. అక్కడి నుండి కర్ణాటక రాష్ట్రంలోని బిదర్ ప్రాంతానికి చేరేందుకు వయ విజయవాడ నుండి సూ ర్యాపేటహైద్రాబాద్ వెళ్తుండగా పోలీసులకు చిక్కారు.

**కోదాడ రూరల్ :** కోదాడ రూరల్ పోలీసులు ఈనెల 17న సాయంత్రం 5గంటలకు కోదాడ సమీపంలోని చిమిర్యాల క్రాస్ రోడ్డు వద్ద నమ్మదగ్గిన వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏపి 11ఎఎం 9991 గంజాయి ఉన్నట్లు గుర్తించారు. నిందితులను అదుపులో తీసుకోని విచారించగా మహారాష్ట్రకు చెందిన నిరగానే ప్రభాకర్ రోడ్డు కాంట్రాక్టర్ వద్ద సూపర్‌వైజర్‌గా పని చేస్తూ గంజాయి వ్యసనానికి గురయ్యా డు. అతడికి వచ్చే జీతం సరిపోకపోవడంతో డబ్బు లు సంపాదించా లని గంజాయి అక్రమ రవాణా వ్యాపారా న్ని మొదలు పెట్టారు. ఒరిస్సా రాష్ట్రంలోని మల్కాన్ గిరి జిల్లాలోని చుట్టుపక్కల ప్రాంతాల నుండి గత సంవత్స రం నుండి గంజాయిని అక్రమ రవాణా చేస్తూ విక్రయిస్తున్నారు. అందులో ఉన్న 37.460 కిలోల గంజా యి, అతను ప్రయాణిస్తున్న కారు, సెల్ ఫోన్‌లను స్వాధీన మం చేసు కున్నారు. గంజాయి విలువ సుమారు రూ. 9లక్షల 25వే లుగా వెల్లడించారు. ఇతడిపై గతంలో భద్రాచలం, విశాఖ పట్నంలో పలు కేసులు నమోదు అ య్యాయి. విచారణ అనంతరం వీరిని రిమాండ్‌కు తరలించారు. కేసును చేధిం చడంలో చాకచక్యంగా వ్యవహరించిన డిఎస్‌పిలు రవి, మట్టయ్య, సిసిఐ సిఐలు శివకుమార్, కోదాడ రూరల్, సూర్యాపేట పట్టణ సిఐలు రజితారెడ్డి, రాజశేఖర్, ఎస్ ఐలు శ్రీకాంత్, అనిల్ రెడ్డి, గోపికృష్ణ, నవీన్‌లను అభినం దించి రివార్డులను అందజేశారు.

# అసమానతలు లేని సమాజం కోసం పోరాడుదాం

### భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన



**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతి–నిధి:** అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాటాలు చేయవలసిన అవ సరం ఎంతైనా ఉందని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన పిలుపునిచ్చారు.సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఐ జిల్లా కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళ లపై జరుగుతున్న అణిచివేతలను అసమానత లను అత్యాచారాల కు వ్యతిరేకంగా పోరా టాలు సాగించాలన్నారు. మహిళలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి రాజకీయ రంగాల్లో ప్రథమ స్థానం కల్పించినప్పుడే మహిళ సాధికారిక సాధ్యమవుతుందన్నారు. రాష్టంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో మహిళలకే ప్రాధాన్యత ఇవాలన్నారు. అర్హులైన నిరుపేద లకు రేషన్ కార్డులు,డబుల్ బెడ్ రూమ్‌లో ఇవ్వాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ కేంద్రంలో అధికా రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహిళ మైనార్టీలపై నిత్యం దాడులు చేస్తున్న వాటిని అరికట్టడంలో చట్టా లను సమగ్రంగా అమలు చేయలేకపోవడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతు న్నాయి అన్నారు. అనేక సంవత్సరాలు మహి ళలు పోరాడి సాధించుకున్న హక్కులను సైతం ఇటు పాలకులు అటు న్యాయస్థానాలు కాల రాస్తున్నారని ఆరోపించారు.మహిళల సాధికా రిత కొరకు ప్రభుత్వాలు కృషి చేయాల న్నారు.ఈ కార్యక్రమంలో సమాఖ్య జిల్లా కన్వీ నర్ గిరి రమ,జిల్లా సమితి సభ్యులు సుజాత, హాసం దుర్గమ్మ, విజయ, సత్యనారాయణ నాయ క్ తదితరులు పాల్గొన్నారు.

# తేమ యంత్రాలలో తేడాలు.. తగిన శాతం రాక తిప్పలు!

### ధాన్యం కొనుగోలు కేంద్రాల యంత్రాలలో లోపాలు..

### రోజుల తరబడి ధాన్యం ఆరబోత...







**ప్రజాపక్షం/హాలియాః** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమను చూసేందుకు ఏర్పా టుచేసిన యంత్రాలు సక్రమంగా పని చేయక ధాన్యంలో ఉన్న తేమను చూడ డంలో వస్తున్న వ్యత్యాసం మూలంగా రైతులు నష్టపోతున్నారు. హాలియాలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొను గోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని పరిశీలించడంలో తేమశాతం యంత్రాలు సరిగా పనిచేయక పోవడంతో రైతులు తెచ్చిన ధాన్యంలో సరైన తేమ లేదంటూ అధికారులు ధాన్యాన్ని తిరస్కరిస్తున్నారు. ఇక్కడ పరిశీలించిన ధాన్యాన్ని రైతులు కొన్ని మిల్లులలో తేమ శాతాన్ని పరిశీలించగా భారీవ్యత్యాసం వస్తుందని దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని అక్కడ అధికారులు పరిశీ లించగా 25శాతం తేమ ఉండగా అదే ధాన్యాన్ని మిల్లులో పరీక్షిం చగా 14శాతం వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 14శాతం తేమ ఉన్న దాన్యం పూర్తిగా ఎండిపోయి ఉంటుందని దీని వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెబుతున్నారు. 17 శాతం తేమ ఉంటేనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తీసుకుంటు న్నారని రైతులు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంత్రాలలో తేమశాతం సక్రమంగా చూపించ కపోవడంతో రైతులు రోజుల తరబడి ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయాల్సి వస్తుంది. ఈ కారణంగా తేమ శాతం భారీగా తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్నచందంగా రైతుల పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కేంద్రాలలో ఉన్న యంత్రాలను అధికారులు పరీక్షించి కొన్ని మరమ్మతులు చేసి వాటిని ఆయా కేంద్రాల్లోకి పంపిస్తున్నారు. ఈ విషయాన్ని రైతులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సరైన స్పందన ఉండడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాలని అధికారులు క్షేత్రస్థా యిలో పరిశీలించి నాణ్యమైన యంత్రాలను సరఫరా చేసి రైతులకు న్యాయం జరిగాలా చూడాల్సిన అవసరం ఉంది.



## పెంటమ్మ దశదినకర్మ

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** పిఏ పల్లి మండల పరిధిలోని కోదండ పురం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు తల్లి ముచ్చర్ల పెంటమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు దశదినకర్మ సందర్భంగా పెంటమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,తెర సత్యనారాయణ రెడ్డి, శీరందాస్ కృష్ణయ్య, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయం సందర్శించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరిలోని మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. మండలంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సంబంధించిన వివరాలను సమీక్ష చేశారు. అదే విధంగా మండల కార్యాలయంలో భద్రపరిచిన సర్వే ఫారంల భద్రతను పరిశీలించారు. త్వరలోనే చేపట్టబోయే సర్వేకు సంబంధించిన డాటా ఎంట్రీకి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను సమీక్షించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో దినకర్, ఎంపీఎస్ఓ, ఏపిఎం పాల్గొన్నారు.

## మొదట ప్రతిపాదించిన స్థలంలోనే కోర్టు భవనాన్ని నిర్మించాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలో ప్రతిపాదించిన కోర్టు సముదాయాల భవనం మార్చి చిట్యాల శివారులో నిర్మించాలనే ఆలోచనలను విరమించుకోని మొదట కేటాయించిన కొమ్మాయిగూడెం దారిలోనే నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించే ఏడు మండలాల ప్రజలకు సేవలు అందిస్తుంది. చిట్యాల శివారులో నిర్మిస్తే దూరమై ప్రజలకు ఇబ్బందిగా మారుతుందన్నా. రామన్నపేటలో ఐదెకరాల భూమిని కేటాయించడం జరిగిందని దానిలో నిర్మించాలన్నారు. చిట్యాల శివారులో నిర్మిస్తే మిల్లుల వాయు, శబ్ధ కాలుష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతారని అన్నారు. రామన్నపేట ఇతర మండలాల ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకోని మొదట ప్రతిపాదించిన కొమ్మాయిగూడెం దారిలోనే నిర్మించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, రషీద్, గణేష్ పాల్గొన్నారు.




# లో వోల్టేజ్ సమస్య పరిష్కారం

+**ప్రజాపక్షం/ మునుగోడు:** మునుగోడు మండలంలోని చీకటిమామిడి ఎలగలగూడెం గ్రామపంచాయతీలకు నీటిని సరఫరా చేసే మోటార్లు లో వోల్టేజ్ సమస్యతో మోటర్లు పోయకపోవడంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లో వోల్టేజ్ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను విద్యుత్ అధికారులతో మాట్లాడి మంజూరు చేయించారు. మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం రెండు గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.ఈ సందర్భంగా అడిగిన వెంటనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల మాజీ సర్పంచులు సురిగి చలపతి, తాటి



కొండ సైదులు, తీర్పారి వెంకటేశ్వర్లు, పోలగోని ప్రకాష్,తీర్పారి ఆంజనేయులు,పోలగోని లింగ స్వామి, పోలగోని సైదులు, తీర్పారి రాజు,పోలగోని రాజు, దాం సైదులు, బక్క ధర్మయ,ఎంపల్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పిడిఎస్ బియ్యం పంపిణీలో లబ్ధిదారులకు కాకుండా పక్కమార్గాన అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోచంపల్లి ఎమ్మార్వో మహేందర్ రెడ్డి సదరు రేషన్ డీలర్లను హెచ్చరించారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు రేషన్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యం పంపిణీ నిర్వహణ స్టాకు పంపిణీ రికార్డులను, పంపిణీ చేసిన బియ్యం ప్రభుత్వం నుంచి దిగుమతి చేసుకున్న బస్తాల స్టాకు బ్యాలెన్స్ షీట్‌ను పరిశీలించామన్నారు. పిడిఎస్ బియ్యం పంపిణీదారులకు సక్రమంగా చేరుతుందా లేకుంటే పక్కదారి పడుతుందా అని క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు రెండు రేషన్ దుకాణాలలో మండలంలోని అన్ని రేషన్ షాపులను పలుమార్లు పరిశీలించి వాస్తవ నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్కడైనా ఎవరైనా రేషన్ పంపిణీ వ్యవస్థలో అక్రమాలు చేస్తే చట్టరీత్య కేసులు నమోదు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పేదల సమస్యలను పరిష్కరించాలి : నరేందర్

**ప్రజాపక్షం /భువనగిరి:** తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాలైన బిసి,ఎస్సి,ఎస్టీ,ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఉద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సమస్యలను పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వినర్ నల్లా నరేందర్ కోరారు. సోమవారం డిఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కే.గంగాధర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికీ కేజీ నుంచి పేజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలని, ప్రజలందరి నాణ్యమైన ఉచిత వైద్యం అంధించాలని కోరారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలని, ప్రతీ గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు 9 డిమాండ్స్ ను ఉంచుతున్నామని అన్నారు. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతలను బట్టి ఉపాధిని కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం గల ఒక ఎకరం వ్యవసాయ భూమిని



ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లునీ నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ 5 పథకాలకు పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కానీరాం పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల బ్రతుకులు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ యాదవ్, జిల్లా నాయకులు మహేష్ మహారాజ్, శ్రీకాంత్ మహారాజ్, శివ, రవి, అశోక్, సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్య

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** యువకుని వేధింపులు తాళాలేక యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో విద్యానగర్ చెందిన సతీష్, సంధ్య దంపతుల కూతురు హాసిని హైదరాబాద్‌లో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతుంది. హాసిని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. నిఖిల్ అనే యువకుడు గత కొన్నిరోజులుగా వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్‌లో అసభ్యకరంగా మేసేజ్‌లు చేస్తూ వేధింపులకు గురి చేయడంతో వేధింపులు భరించలేక నిన్న రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిందని తండ్రి సతీష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సభ్యత్వ నమోదు

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్ పాల్గొని ప్రపంచం లోనే అతిపెద్ద పార్టీ అయినా బిజెపి లోకి యువత భారీ ఎత్తున సభ్యత్వం నమోదు చేసుకోవడం జరుగుతుందని అయన అన్నారు.ప్రతి భూత్ లో 200 మంది సభ్యులను చేర్చాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొతెం కరుణాకర్,మండల ఉపాధ్యక్షులు వద్దిరెడ్డి మల్లారెడ్డి,బిజెపి జిల్లా నాయకులు గంజి సత్యనారాయణ,గుండాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో శివుడికి భస్మాభిషేకం

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా మండలంలోని పిల్లలమర్రి శివాలయంలో స్వామివారికి 365కేజీల బస్మంతో భస్మాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామున పంచామృతాలతో పరమశివునికి రుద్రాభిషేకం చేసి అందమైన పూలతో స్వామివార్లను అలంకరించారు. ఈ సందర్భంగా దీక్షా స్వాములు చేసిన భజనలు, శివనామ కీర్తనలతో దేవాలయాలు దద్దరిల్లాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మాజీ జెడ్పి చైర్ పర్సన్ గుజ్జా దీపికయుగేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి దీక్షా స్వామి ఆదిత్య గ్రామం నుండి పిల్లలమర్రి శివాలయాలకు పాదయాత్రతో తరలి వచ్చి తనభక్తిని చాటుకున్నాడు. అరుద్రా నక్షత్రం సందర్భంగా మంగళవారం ఎరకేశ్వర, నామేశ్వర స్వామి దేవాలయంలో రుద్రాభిషేకం అనంతరం అన్నాభిషేకం చేయనున్నట్లు అర్చకులు సంతోష్ శర్మ తెలిపారు.



## ఓటు నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/నూతనకల్:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు కోసం ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని టిపియుఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి కోరారు. సోమవారం మండలంతో పాటు మద్దిరాల మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల నమోదు చేసుకోవాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు దరఖాస్తు ఫాం 19, సర్వీస్ సర్టిఫికెట్‌పై ప్రిన్సిపల్ సంతకం చేసిన కాపి, ఓటరు ఐడి, ఆధార్ కార్డు, పాస్‌పోట్ సైజ్ పోటో ఉండాలన్నారు. 2019లో ఉన్న ఓటర్ల జాబితా పూర్తిగా రద్దు చేసినందున ప్రతి ఒక్కరు తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మూసీ నదిని ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన మంచినీటి నదిగా మార్చడానికి కేంద్రం రాష్ట్రానికి కావాల్సిన నిధులు ఇవ్వకపోగా అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేయడం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి తగదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైద్రాబాద్ గుండా ప్రవహిస్తున్న మూసినది మురికి కూపంగా మారి అస్తవ్యస్తంగా తయారైందని మూసీ నదిని కాపాడడం కోసం సీఎం రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఈ క్రమంలో మూసీ చుట్టుపక్కల ఉన్న ఇండ్లను తొలగిస్తూ వారికి ప్రభుత్వ ఇంటి స్థలంతోపాటు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను కట్టిస్తున్నా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడడం తగదన్నారు. వీలైతే కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలన్నారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించొద్దన్నారు.



## కాంగ్రెస్ గెలుపు ఖాయం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** జార్ఖండ్, మహారాష్ట్ర సహా వివిధ రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల్లో రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని పార్టీ జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మరని అన్నారు. దేశాన్ని, రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడే శక్తి కాంగ్రెస్‌కు మా త్రమే ఉందన్నారు. మాహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ తరుపున సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ప్రచారం నిర్వహిస్తుండడంతో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.





## అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ

**ప్రజాపక్షం /భువనగిరి:** భువనగిరిలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం పడి పూజ చేశారు. స్వాములు చిగుర్లపల్లి చంద్రయ్య గౌడ్(18వ యాత్ర సందర్భంగా)ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతారం మొట్టె రాకేష్ అండ్ ఫ్యామిలీ ఆర్ నరేంద్ర శర్మ పంతులు ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు 600 మందికి అన్న ప్రసాదము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురుస్వామి, కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీకటిమల్ల రాములు గురుస్వామి, ఉపాధ్యక్షులు చింత రవి, సభ్యులు పోకల సోమన్న, జీడిగం లక్ష్మయ్య, సుగుల్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం స్ధానిక వాసవి గార్డెన్‌లో ఆర్యవైశ్యులు సామూహిక సత్యనారాయణ స్వామి వత్రాలు నిర్వహించడం జరిగింది. పండితులు ఉప్పల రమేష్ శర్మ, అనిల్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచరణల నడుమ స్వామి వారి వ్రతాలను నిర్వహించారు. అనంతరం వన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో బజ్జూరి నాగరాజు, గట్టు సత్యనారాయణ, బుక్క కృష్ణమూర్తి, శ్రీనివాస్, దశరథ, సతీష్, లింగమూర్తి, లింగయ్య, కృష్ణ, చంద్రశేఖర్, సంతోష్, వెంకటేష్, యాదగిరి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/ నాంపల్లిః** మండల పరిధిలోని మల్లపురాజుపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకుశ్యామల నాగసేనారెడ్డి సహకారంతో త్రివేణి సంగమం సోషల్ వర్క్ సోసైటి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ చేశారు. సోమవారం పుస్తకాల పంపిణీ కార్యక్రమానిక ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లగొండ జిల్లా బాలల సంక్షేమ సమితి మెంబర్ ఈద భాస్కర్ మాట్లాడుతూ మానవాళికి ప్రపంచాన్ని చూడటానికి రెండు కండ్లు ఎంత ముఖ్యమో నేడు మానవ జీవితానికి చదువు అంతే ముఖ్యం తప్ప మరో మార్గం లేదని అన్నారు. మనిషిని విద్య ప్రపంచానికి పరిచయం చెపించటంతో పాటు మన జీవితాలకు తరగని ఆస్తి గా ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను తప్పకుండా పాఠశాలకు పంపించి చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ ఈద శేఖర్, సిబ్బంది శ్రీనువాసులు, రవి కుమార్ , మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం /నిడమనూరుః** ఐకెపి ఆధ్వర్యంలో నిడమనూరు మండల పరిధి నందికొండ వారి గూడెం భోగమంతలపాడు ఇండ్లకోటయ్య గూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఎడవల్లి రంగసాయి రెడ్డి, నిడమనూర్ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సన్నధాన్యానికి అందిస్తున్న 500 రూపాయల బోనస్ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చివరి దాన్నపు గింతవరకు ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింగ్ కృష్ణయ్య, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, ముంగి శివమరియ, కొండ శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, ఎడవల్లి నరేందర్ రెడ్డి, మారుతి సురేందర్ రెడ్డి, మేరెడ్డి వెంకటరమణ, మంజుల శ్రీనివాస్, సలికంటి సత్యం పాల్గొన్నారు.

# మహిళ సంఘాలలో సభ్యులను చేర్పించాలి




**ప్రజాపక్షం/ శాలిగౌరారంః** మహిళా సంఘాలలో లేని మహిళలను సంఘాలలో చేర్పించాలని ఏపిఎం జానకి అన్నారు. సోమవారం రోజు శాలిగౌరారం మండల మహిళా సమాఖ్యలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో జ్యోతిలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏపీఎం జానకి మాట్లాడుతూ.. మహిళ సంఘాలలోని సభ్యులకు లోన్ భీమా, ప్రమాద భీమా సౌకర్యం ఉంటుందని ,ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి అక్టోబర్ వరకు 20 కోట్ల రూపాయలు మండల మహిళా సమాఖ్యకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. శ్రీనిధి ద్వారా గేదెల లోన్లు మంజూరు చేయడం జరిగింది. అనంతరం ఎంపీడీవో కోళ్ల పెంపకం గురించి చెప్పడం జరిగింది.తెలంగాణ సంబరాలతో పాటు ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనిధి అధ్యక్షురాలు అండాలు, ప్రధాన కార్యదర్శి శ్రీలత, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు తాటిపాముల సైదులు, శంకర్, వివో ఏలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఆసుపత్రుల దోడిడీని అరికట్టాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రకళ, కొత్తపల్లి రేణులకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్ల ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ముద్రించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందకపోవడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా తీవ్ర నష్టపోతున్నారని చెప్పారు. హెల్త్ ఇన్సూరెన్స్‌లలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. డయాగ్నోస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియాపై ప్రభుత్వం నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సంతోషిమాత, ఐతరాజు పద్మ, కట్ట కల్పన, రేణుక, జాన్ సుందర్, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యాశాఖ మంత్రిని కేటాయించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పాలకులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత బస్స్ పాస్, మెట్రో పాస్‌లను ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, నాయకులు శ్రీనివాస్, పిడమర్తి భరత్, మహేష్, పవన్, జీవన్, గణేష్, నవీన్, రంజిత్ పాల్గొన్నారు.

## గురుకుల పేరెంట్స్ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల నూతన కమిటిని సోమవారం కళాశాలలో ప్రిన్సిపల్ శౌరీ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుగా పోలే చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, జనరల్ సెక్రటరీ ధనమ్మ, జా యింట్ సెక్రటరీ సాయి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ము త్యాలు, యాదయ్య, కృష్ణవేణి, ఆంజనేయులను ఎన్నుకున్నారు.



## పారామెడికల్ కోర్సుల దరఖాస్తుకు నేడే తుది గడువు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** జిల్లాలో మిగిలిపోయిన నర్సింగ్ పారామెడికల్ కోర్సు ట్రైనింగ్ పొందేందుకు దరఖాస్తుకు నేడే చివరి తేదీ అని ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు. సోమవారం పోచంపల్లి పట్టణంలో ప్యాడి ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లను పరిశీలన అనంతరం ఆయన యాదాద్రి జిల్లాలో అనస్తటిషియన్ ఎక్రే ట్రైనింగ్ కోర్సులకు 20సీట్లు ఉన్నట్లు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో మంచి డిమాండ్ ఉన్న కోర్సులు కాబట్టి తప్పకుండా ఈ కోర్సులలో ఇచ్చే ట్రైనింగ్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెడికల్ కాలేజీల్లో ట్రైనింగ్ ఇస్తారని ట్రైనింగ్ పూర్తయిన తర్వాత వెంటనే ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా సంబంధిత వెబ్సైట్‌కు వెళ్లి అప్లికేషన్ ఫారంను డౌన్లోడ్ చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మిల్లులకు ధాన్యం సరఫరా చేయాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ప్రభుత్వం కేటాయించిన మిల్లులకు వెంటనే సరఫరా చేయాలని డిఎస్‌వో వెంకటేశ్వర్లు పిఏసిఎస్ సీఈవో పల్లా తిరుపతిరెడ్డికి సూచించారు. సోమవారం ఆయన మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ధాన్యం తేమ శాతం 17 వచ్చినటువంటి ధాన్యాన్ని, తాలు లేని ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మిల్లులకు సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, ఏఈవో మల్లేష్, మానిటరింగ్ అధికారి శరత్‌కుమార్, సెంటర్ ఇంచార్జీ హరి తదితరులు పాల్గొన్నారు.

## బిసిల సమరభేరి సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశ వ్యాప్తంగా బీసీ కులగణన ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న హైద్రాబాద్‌లో రవీంద్రభారతిలో బీసీల సమరశంఖారావం పూరిస్తున్నట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయే తప్పా బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయయన్నారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి గంగార్, చిలకల మురళీయాదవ్, మహేశ్వరం నరేష్, రాజు, ఉపేందర్, హరి పాల్గొన్నారు.

## నేటి నుండి ఇందిరా మహిళా శక్తి గ్రామసభలు




**ప్రజాపక్షం /నిడమనూరుః** తెలంగాణ సంబరాల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి గ్రామసభలను ఈనెల 19 నుండి డిసెంబర్ 9 వరకు నిర్వహించనున్నట్లు ఏపిఎం లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల సమైక్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సభల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర విషయాలపై చర్చించారు, సంఘంలో లేని మహిళలను మహిళా సమ భావన సంఘాల్లో చేర్పించడం, ప్రమాద బీమా తదితర విషయాలపై అవగాహన కల్పించడం, మహిళలను వ్యాపారం వైపు ప్రోత్సహించడంతో పాటు డిసెంబర్ నుండి ప్రభుత్వం అందించనున్న వడ్డీ లేని రుణాలను నూరు శాతం గ్రౌండ్ చేయించడం వివిధ అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘం సభ్యులు సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాక

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణం లోని పిఎస్ఆర్ సెంటర్‌లో నిర్మిస్తున్న గ్రంధాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించడానికి సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు వస్తున్నట్లు గ్రంధాలయాధికారి కంచర్ల శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నూతన గ్రంధాలయ భవనం కొరకు నిధులు మంజూరై పనులు జరుగుతున్న నేపధ్యంలో గ్రంధాలయానికి వచ్చే వికలాంగుల సహాయార్థం భవన నిర్మాణంలో మార్పులు చేర్పులు చేసి పనులు పరిశీలించేందుకు జిల్లా గ్రంధాలయ చైర్మన్‌తో పాటు జిల్లా అధికారులు రానున్నారు.

## విద్యుత్తు అంతరాయం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మున్సిపాలిటీ పరిధి, మండలంలోని పిలాయిపల్లి, దేష్‌ముఖి గ్రామాలకు నేడు విద్యుత్ అంతరాయం కలుగుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ అలాగే మున్సిపల్ పరిధిలో విద్యుత్ సరఫరాకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మలను నరికేందుకు ఒంటిగంట 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే పిలాయిపల్లి, దేశ్ముఖిలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 నాలుగు గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు.

## నిత్యాన్నదానం



**ప్రజాపక్షం/కోదాడ:** అయ్యప్పస్వాములకు నిత్యాన్నదానం చేయడం అభినందనీయమని కోదాడ మండల విద్యాధికారి సలీంషరిఫ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని గాలి రమేష్‌నాయుడు అన్నదాన సన్నిదానంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మాలదారణతో అధ్యాత్మికకతతో పాటు ఆరోగ్యం కలుగుతుందన్నారు. అయ్యప్ప స్వాముల దీక్షలు విజయవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాసనాయుడు, దాతలు కోర్టు సూపరిండెంట్ విజయభాస్కర్‌రెడ్డి, రజని దంపతులు ఉన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** ధాన్యం కొనుగోలులో రైతులు నాణ్యత ప్రమానాలు పాటించాలని వ్యవసాయ విస్తరణ అధికారులు మహేష్, గోపి లు కోరారు. సోమవారం మండలంలోని రెడ్లకుంట, దొరకుంట, నల్లబండగూడెం, బాలాజీనగర్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యంను తీసుకవచ్చేటప్పుడు తాలు, రాళ్లు లేకుండా తేమ శాతం ఉండే విధంగా చూడాలని కోరారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యంను తీసుకవచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఇవో కృష్ణ, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్3 పరీక్ష సోమవారం పేపర్3 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరిగిన పేపర్3 పరీక్ష ముగియడంతో అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేశారు. పట్టణం, మండలంలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 7798 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా పేపర్3 పరీక్షకు 2900 మంది హాజరయ్యారు. 37 శాతం మంది హాజరు కాగా 63శాతం మంది గైర్హాజరయ్యారు. కాగా ఆయా పరీక్షా కేంద్రాలను సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు ఉన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా

### 19,641 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సుమారు 19,641 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన 19,641 క్వింటాళ్ల ధాన్యంలో 18,798 క్వింటాళ్ల దొడ్డురకం ధాన్యం, 846 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం ఉందన్నారు. అదేవిధంగా డివిజన్‌లో 30 చౌకధరల దుకాణాల్లో డీలర నియామకానికి ఆయా కేటగిరీల నుంచి అభ్యర్థులు దరఖాస్తులు చేసుకునేందుకునుగా ఈనెల 25 వరకు గడువును పొడిగించినట్లు తెలిపారు. ఇక ముందు గడువు పెంచమని పేర్కొన్నారు.

## మండల రైతు వేదికలో కనీస వసతులు కల్పించాలి




**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో కనీస వసతులు లేక ప్రజలు, అధికారులు అనేక అవస్థలు పడుతున్నారని తక్షణమే కనీస వసతులు కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. ఆయన సోమవారం రైతు వేదికను సందర్శించి మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి వచ్చే రైతులకు కనీసం మంచి నీటి వసతి, మహిళా రైతులకు, మహిళా అధికారులకు వాష్ రూమ్ సదుపాయం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, స్థానిక మండల ప్రభుత్వ అధికారులు స్పందించాలని అన్నారు. రైతులకు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రైతు భరోసా తక్షణమే అమలు చేయాలని, కొత్త రైతులకు రైతు భరోసా కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న రైతు బీమా డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, టౌన్ కార్యదర్శి వడ్డిబోయిన మహేందర్, చెరుకు అనిల్, చీరాల ఉపేందర్, బందెల పోశయ్య, సాయిలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌పై దాడి బాధాకరం : మాజీ ఎంపిపి పార్వతి



**ప్రజాపక్షం/చందంపేట:** లగచర్లలో కలెక్టర్ మరియు ఉన్నతాధికారులపై జరిగిన దాడి చాలా బాధాకరం అని చందంపేట మాజీ ఎంపిపి నున్సావత్ పార్వతిచందునాయక్ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై చెడు అభిప్రాయాం రావాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నాలు చేస్తుందని ఇందులో భాగంగానే కలెక్టర్‌పై, అధికారులపై దాడి చేయడం జరిగిందని ఆమె అన్నారు. గిరిజనులు భూములు కోల్పోతే అధికారులు, జిల్లా కలెక్టర్ గిరిజనుల ఇబ్బందులను తెలుసుకొని పరిష్కరించడానికి వస్తే రాజకీయ లబ్ది కోసం గిరిజనులను ముందు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన వారి కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పథకాలకు శ్రీకారం చూడుతుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక ఇలాంటి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.

## కొండల్‌రెడ్డికి మంత్రి నివాళి



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి తండ్రి అండెం కొండల్‌రెడ్డి ఆదివారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. సోమవారం నూనెగూడెం గ్రామంలో అండెం కొండల్‌రెడ్డి పార్థివ దేహానికి రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట భువనగిరి ఎంఎల్ఏ కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య, తుంగతుర్తి ఎంఎల్ఏ సామేలు, మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి యాదగిరి, వెంకటేశ్వర్లు, నరేష్, రవికుమార్ ఉన్నారు.

## కోదాడలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని టిఎస్ పిఎస్సీ ఆధ్వర్యంలో రెండవ రోజు నిర్వహించిన గ్రూప్3 పేపర్ 3 పరీక్ష సోమవారం ప్రశాంతంగా ముగిసింది. కాగా తొలిరోజు కంటె రెండవ రోజు హజరు స్వల్పంగా పెరిగింది. మొత్తం 7592 మంది అభ్యర్థులకు గానూ 3249 మంది హాజరయ్యారు. పట్టణంలోని సన ఇంజనీరింగ్ కళాశాలలో ఒక్క నిమిషం ఓ విద్యార్థి ఆలస్యంగా రావడంతో గేటు వద్ద పోలీసులు పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. దీంతో ఆతను ఆవేదన వ్యక్తం చేసు వెనుదిరిగాడు. కాగా రెండవ రోజు పేపర్ 3 ఎకానమి డెవలప్‌మెంట్ పేపర్‌లో ఎనాల్సిస్‌పై ఎక్కువ ప్రశ్నలు అడిగారని అభ్యర్థులు వాపోయారు. కాగా పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## వ్యాధినిరోధక టీకాలపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** మండలంలోని గాంధీనగర్ సమీపంలోని పిజిఎఫ్ కళాశాలలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, సూపర్‌వైజర్లకు వ్యాధినిరోధక టీకాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ అవసరమైన వారికి మాత్రమే ఆంటీబయోటిక్స్ వాడకం చేయాలన్నారు. లేని పక్షంలో చేడు ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. అనంతరం వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు ఆరోగ్య దీపికను ఆవిష్కరించి అందజేశారు.

## మాల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం /హాలియా:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాట సమితి హాలియా మండల మాల మహానాడు ఆధ్వర్యంలో మాల సింహం గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా సీనియర్ నాయకులు నామలింగయ్య ,రెడ్డి మల్ల సురేష్. మండలి చెన్నయ్య ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్గొండ జిల్లా చైర్మన్ గోలి సైదులు సోమవారం పోస్టర్ ఆవిష్కరిణించి మాట్లాడుతూ .భవిష్యత్తు కాలంలో మాలలకు విద్యా ఉద్యోగ, రాజకీయపరంగా వెనకబడిపోయే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మాలల హక్కుల కోసం ఎస్సీ వర్గీకరణను, 29 జీవోను వ్యతిరేకిస్తు పెద్ద ఎత్తున హైదరాబాద్ లో మాలల సింహగర్జనను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు మాలలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్లు రేఖల సైదులు, తెలగమల్ల యాదగిరి , సురేష్, చెన్నయ్య , గోపాల్, వాసు, కోటయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పట్టణ కేంద్రానికి చెందిన సీత మధు ఇటీవలే మృతి చెందగా మృతుని తోటి 2006/7 బ్యాచ్ ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు సోమవారం మృతుని దశదినకర్మకు హాజరయ్యి బాధిత కుటుంబానికి రూ.30వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాగేష్, దేవరకొండ కిరణ్, యాదగిరి, పరమేష్, లింగస్వామి పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే తనిఖీ

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** మండలంలోని అనంతారం గ్రామంలో జరుగుతున్న ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వేను జెడ్పి సిఈఓ ఎన్.శోభారాణి తనిఖీ చేశారు. సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి రికార్డులను పరిశీలించారు. అనంతరం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. రైతులని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, సిబ్బంది పాల్గొన్నారు.